సాక్షి తిరుపతి

ఆదివారం । 12 । జనవరి । 2025



ఆశించిన రద్దీ ఏదీ?

తిరుమలలో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల సందర్భంగా భక్తులు స్వామివారిని అంతంతమాత్రంగానే దర్శించుకున్నారు. - IIలో



ట్రిపుల్ ఐటీ స్నాతకోత్సవం

శ్రీసిటీలోని ట్రిపుల్ ఐటీ కళాశాల స్నాతకోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. - IIలో



సహస్ర దీపాలంకరణ సేవ

తిరుమల : తిరుమలలో సహస్ర దీపాలంకరణ సేవ వైభవంగా సాగింది. పద్మశ్రీ డాక్టర్ శోభా రాజు బృందం సంకీర్తనలతో అలరించారు.

న్యూస్‌రీల్

ఎస్వీ వేద పరిరక్షణ ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం

తిరుమల: హైదరాబాద్‌కు చెందిన సాయి రాఘవేంద్ర నిర్మాణ సంస్థ చైర్మన్ ఎం.జనార్ధన్ అనే భక్తుడు టీటీడీ శ్రీవేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్ట్‌కు రూ.10,00,116 విరాళం ఇచ్చారు. శనివారం తిరుమలలోని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు క్యాంప్ కార్యాలయంలో విరాళానికి సంబంధించిన చెక్ ను ఆయనకు అందజేశారు.

తిరుపతి జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీగా మణికంఠ



తిరుపతి క్రైం: తిరుపతి జిల్లా ఇన్చార్జ్ ఎస్పీగా చిత్తూరు జిల్లా ఎస్పీ వియస్ మణికంఠ చందోలు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఇక్కడ పని చేస్తున్న జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు బదిలీ అవ్వడంతో మణికంఠకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు ఉత్తర్వులు జారీచేశారు.

20 సూత్రాల కార్యక్రమాన్ని పటిష్టం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న 20 సూత్రాల విభాగ చైర్మన్ లంకా దినకర్

తిరుపతి అర్బన్: జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలి ఆ విభాగానికి చెందిన చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో 20 సూత్రాల కార్యక్రమం అమలుపై ఆయన కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌తో పాటు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, తిరుమలకు విచ్చేసే భక్తులకు, పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, స్మార్ట్ సిటీగా తిరుపతి అభివృద్ధిపై చర్చించారు. ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యం వికసిత భారత్ 2047గా వెల్లడించారు. టీటీడీ బోర్డ్ మెంబర్ భానుప్రకాష్‌రెడ్డి, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

తిరుపతి అర్బన్: సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదివారం తిరుపతికి విచ్చేయనున్న నేపథ్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఆయన సీఎం ఏర్పాట్లపై జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ మణికంఠ చందోలుతో కలసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 3.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారని చెప్పారు. తర్వాత తిరుచానూరు సమీపంలో ఏజీఅండ్‌పీ సంస్థ వారు వినియోగదారులకు ఏర్పాటు చేసిన పీఎన్‌జీ గృహ గ్యాస్ కనెక్షన్లను ప్రారంభిస్తారని తెలిపారు. అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, వెంకటరావు, శ్రీనివాసరావు, ఆర్డీఓ కిరణ్మయి, రామ్మోహన్, జిల్లా అధికారులు, విమానాశ్రయ అధికారులు పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్ల పరిశీలన

రేణిగుంట: సీఎం చంద్రబాబునాయుడు ఆదివారం తిరుచానూరుకు రానున్న నేపథ్యంలో శనివారం రేణిగుంట విమానాశ్రయంలో ముందస్తు భద్రత లైజన్ సమావేశం నిర్వహించి ఏర్పాట్లను కలెక్టర్ వెంకటేశ్వర్ పరిశీలించారు. ఆయన జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

వడ్డె ఓబన్న పోరాటం చిరస్మరణీయం



స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకల్లో కలెక్టర్, జేసీ, అధికారులు

తిరుపతి అర్బన్: స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డె ఓబన్న పోరాటాలు చిరస్మరణీయమని 20 సూత్రాల ప్రోగ్రాం చైర్ పర్సన్ లంకా దినకర్, కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శనివారం వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. జేసీ శుభం బన్సల్‌తోపాటు డీఆర్వో నరసింహులు హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ, వడ్డె ఓబన్న పోరాటాలను గుర్తుచేశారు. నంద్యాల జిల్లా, సంజామల మండలంలోని నొస్సం గ్రామంలో నివసిస్తున్న వడ్డె సుబ్బన్న సుబ్బమ్మ దంపతులకు 1807లో వడ్డే ఓబన్న జన్మించారని తెలిపారు. వడ్డె ఓబన్న బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి చంద్రశేఖర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, వివిధ సంఘాల బీసీ నాయకులు పాల్గొన్నారు.



● తెప్పపై కనువిందు

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వరస్వామి స్వామి తెప్పోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం రాత్రి శ్రీకామాక్షి అమ్మవారు తెప్పపై విహరిస్తూ భక్తులను కనువిందు చేశారు. విద్యుద్దీపాలంకరణతో సుందరంగా అలకరించిన తెప్పపై ఆశీనులైన శ్రీకామాక్షి అమ్మవారు కపిలతీర్థం పుష్కరిణిలో ఏడు చుట్లు తిరిగి చూపరులను ఆకట్టుకున్నారు. అమ్మవారికి భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆలపించిన భక్తి సంకీర్తనలు అలరించాయి. ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

● వైభవంగా తెప్పోత్సవం



తిరుమలలో వైకుంఠ ద్వాదశి సందర్భంగా చక్రస్నానాన్ని వైభవంగా నిర్వహించారు. శనివారం తెల్లవారు జామున శ్రీసుదర్శన చక్రత్తాళ్వార్‌ను శ్రీవారి పుష్కరిణికి తీసుకొచ్చి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం చక్రత్తాళ్వార్‌కు ఆగమోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. - తిరుమల



పండుగ ఆఫర్లు.. స్తంభించిన కొనుగోళ్లు

గత ఐదేళ్లు సందడిగా సాగిన సంక్రాంతి ఈ యేడు వెలవెలబోతోంది. పండగ సందర్భంగా పసిడి, వస్త్ర, హోల్ సేల్ దుకాణాలు బంపర్ ఆఫర్లు ప్రకటించినా ఫలితం లేకుండా పోయింది. చేతిలో చిల్లి గవ్వలేక ప్రజలు దిక్కులు చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. వడ్డీలకు తెచ్చిన సంక్రాంతి సరంజామా అమ్ముడు పోక వ్యాపారులు కుమిలి పోవాల్సి వస్తోంది. గత ప్రభుత్వంలో టంచన్‌గా సంక్షేమ పథకాలు అందడంతో ప్రజల చేతిలో ఎప్పుడూ లక్ష్మీదేవి కళకళలాడుతూ నాట్యం చేసేది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా.. సంక్షేమ పథకాలు పూర్తిగా అటకెక్కించడంతో కాళ్లు కడుపులో ముడుచుకుని డొక్కలు మాడ్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలోనే పల్లె.. పట్నం తేడా లేకుండా వ్యాపారులు తీవ్ర నష్టాల ఊబిలో కూరుకుపోవాల్సిన పరిస్థితి తలెత్తింది.

- జిల్లాలో వెలవెలబోతున్న వ్యాపారాలు
- బంపర్ ఆఫర్లు ప్రకటించినా 70 శాతం మేర పడిపోయిన విక్రయాలు
- చేతిలో చిల్లిగవ్వలేక దిక్కులు చూస్తున్న ప్రజలు
- గత ఏడాది క్రమంతప్పకుండా సంక్షేమ పథకాలు
- కూటమి ప్రభుత్వంలో అందని 'సంక్షేమం'
- అప్పులు చేయాల్సిన పరిస్థితి అంటూ నిట్టూర్పులు
- భారీ నష్టాలు తప్పవంటున్న వ్యాపారులు

తిరుపతి సిటీ: జిల్లాలో సంక్రాంతి కళ తప్పింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు నెలలు గడుస్తున్నా ఒక్క సంక్షేమ పథకం ప్రజలకు అందకపోవడంతో నానా ఒక్కట్లు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి, రైతు భరోసా, ఆసరా, చేయూత, వాహన మిత్ర, కాపు నేస్తం, విద్య, వసతి దీవెన వంటి పథకాలకు సంబంధించిన నగదు నేరుగా కుటుంబంలోని మహిళల పేరుతో క్రమం తప్పకుండా జమ చేసేవారు. పండగలకు కావలసిన సామగ్రికి కొదవలేకుండా సంతోషంగా సంక్రాంతిని జరుపుకునేవారు. తిరుపతి జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో అన్ని రకాల దుకాణాలు సంక్రాంతి సందడితో కళకళలాడుతుండేవి. ప్రస్తుతం ఆ పరిస్థితిలేదు. తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, చంద్రగిరి, సత్యవేడు, గూడూరు, సూళ్లూరుపేట పట్టణాలలో వస్త్ర దుకాణాలు, నిత్యావసరాల హోల్‌సేల్, రీటైల్ దుకాణాల్లో వ్యాపారం 70 శాతం మేర తగ్గిపోయింది. ఈ ఏడాది సంక్రాంతికి భారీ నష్టాలు తప్పవంటూ వ్యాపారులు వాపోతున్నారు.

ఆఫర్లతో ఆకట్టుకున్నా వ్యాపారం నిల్

జిల్లాలోని వస్త్ర దుకాణాలు, ఎలక్ట్రానిక్, మొబైల్, హోంనీడ్స్, ఫర్నిచర్, ద్విచక్ర, కార్ల షోరూంలు, పేరొందిన సూపర్ మార్ట్‌లు సంక్రాంతి అమ్మకాలను పెంచుకునేందుకు చేసిన ప్రయత్నాలు పనిచేయలేదు. సంక్రాంతి స్పెషల్ ఆఫర్లు అంటూ భారీ డిస్కౌంట్లు, వన్ ప్లస్ వన్ ఆఫర్లు, 50 నుంచి 70శాతం డిస్కౌంట్ ఆన్ సేల్స్ ఆఫర్లతో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అలాగే కొనుగోలుపై స్క్రాచ్ కార్డ్స్, గిఫ్ట్ ఐటమ్స్, బంపర్ డ్రాలో కిలో బంగారం, వెండి, కార్లు, ద్విచక్ర వాహనాలు గెలుచుకోండి అంటూ... దుకాణదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా అమ్మకాల శాతం పెరగలేదు. ఈ ఏడాది సంక్రాంతికి భారీ నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందంటూ వాపారులు వాపోతున్నారు.

గణనీయంగా పడిపోయిన అమ్మకాలు



తిరుపతిలో గత పదేళ్లుగా వస్త్ర దుకాణం నడుపుతున్నాం. ప్రతి సంక్రాంతి పండుగ నెలలో రోజుకు రూ.2లక్షల వరకు వ్యాపారం జరిగేది. ఈ ఏడాది పండుగ నెలలో రోజుకు రూ.25వేలు కూడా దాటడం లేదు. గుజరాత్, బెంగళూరు, చెన్నై నుంచి భారీ ఎత్తున పెట్టుబడి పెట్టి పలు వెరైటీ వస్త్రాలు తీసుకొచ్చాం. డిస్కౌంట్లు, బంపర్ ఆఫర్లు ప్రకటించాం. కానీ ప్రయోజనం లేదు. ప్రజల చేతుల్లో నగదు చెలామణి లేదు. ఈ ఏడాది నష్టాలు తప్పవు. – శ్రీనివాసన్, వస్త్రవ్యాపారి, తిరుపతి

వ్యాపారం అంతంత మాత్రమే



సంక్రాంతి ఆఫర్లతో ఎలక్ట్రానిక్స్ వస్తువులు, టీవీ, మొబైల్స్ దుకాణాలు కళకళలాడేవి. కానీ ఈ ఏడాది వెలవెలబోతున్నాయి. తూతూమంత్రంగా వ్యాపారం జరుగుతోంది. గత ఏడాది మా షాపులో మొబైల్ వ్యాపారం లక్షల్లో ఉండేది. ఈ ఏడాది ఇప్పటి వరకు కేవలం ఐదు మొబైల్స్ మాత్రమే విక్రయించామంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి సంక్రాంతి భవిష్యత్‌లో వస్తే ఇక వ్యాపారులు షట్టర్ క్లోజ్ చేసుకోవాల్సిందే. – రమేష్, మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ దుకాణం యజమాని, తిరుపతి

నష్టాలు తప్పవు



సంక్రాంతి అంటే నూతన వస్త్రాలు ధరించని పేద కుటుంబం రాష్ట్రంలో ఉండ దు. అలాంటిది ఈ ఏడాది వస్త్ర వ్యాపారం పూర్తిగా నిర్వీర్యమైంది. బెంగళూరు, చెన్నై నుంచి రెడీమేడ్స్, జాబీ డ్రస్సులు తీసుకొచ్చి రోడ్డుపైన అమ్ముతున్నాను. కొన్న ధరకే విక్రయిస్తున్నా ప్రజలు మొగ్గు చూపడం లేదు. గత ఏడాది ప్రజలు ఎగబడి కొనుగోలు చేశారు. గతంలో రోజుకు రూ.20వేల వరకు వ్యాపారం జరిగేది. ఈ ఏడాది రోజుకు ఒక్క డ్రస్ కూడా అమ్మలేక పోతున్నాం. అప్పులకు వడ్డీ సైతం కట్టే పరిస్థితి లేదు. – గిరి, రెడీమేడ్ డ్రస్సులు విక్రయిస్తున్న చిరువ్యాపారి, కేటీ రోడ్డు తిరుపతి

రోజుకు డజన్ గాజులు కూడా అమ్మడం లేదు



నగరంలో మహిళలు బ్యాంగిల్స్ కోసం ఎగబడే వారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి లేటెస్ట్ మోడల్ బ్యాంగిల్స్ తెచ్చాను. కనీసం రోజుకు డజన్ బ్యాంగిల్స్ కూడా అమ్మడమే కష్టంగా ఉంది. గత ఏడాది బ్యాంగిల్స్ తెచ్చినవి తెచ్చినట్టే అమ్మేసేదాన్ని. బాబు ప్రభుత్వంలో ఒక్క పథకం కూడా పేదలకు అందలేదు. నగదు చేతిలో లేకపోవడంతో మహిళలు ఒట్టిచేతులతో మిగిలారు. – డీ.జీవలక్ష్మి, బ్యాంగిల్స్ దుకాణ యాజమాని, తిరుపతి

గ్రామాల్లో పరిస్థితి దారుణం



సంక్రాంతి అంటేనే గ్రామీణ పల్లెల్లో కోలాహలం నెలకొంటుంది. అలాంటిది ఈ ఏడాది అటువంటి పరిస్థితి కనబడలేదు. రైతుకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందలేదు. అన్నదాత సుఖీభవ అన్నారు. ఇంతవరకు ఆ ఊసే లేదు. చాలామంది నా లాంటి చిన్నకారు రైతులు అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితిలో పండుగ ఎలా చేసుకోవాలి. మా పిల్లలు చెన్నైలో బీటెక్ చేస్తున్నారు. పండుగకు వచ్చారు. పిల్లలకు కొత్త బట్టలు కూడా తీసివ్వలేకపోతున్నాం. – వెంకట చెంచయ్య, రైతు, శ్రీకాళహస్తి

నీవే దిక్కు స్వామీ!

- ప్రారంభమైన రెండో విడత టోకెన్ల పంపిణీ
- జిక్కుజిక్కుమంటూనే కౌంటర్లలోకి భక్తులు
- కలవరపెడుతున్న తొక్కిసలాట ఘటన
- మూడు చోట్లే వైకుంఠ ద్వార దర్శ టోకెన్లు పంపిణీ
- మృతుల కుటుంబాలకు పరిహారం టీటీడీ నుంచేనా? ప్రభుత్వం ఇవ్వదా?



విష్ణు నివాసంలో శనివారం రాత్రి టోకన్లు తీసుకుంటున్న భక్తులు

సాక్షి ప్రతినిధి, తిరుపతి: 'నిను చూసి తరించాలని.. నీ సేవతో పులకించాలని తరలి వచ్చాము. మా యోగక్షేమాలు నీపైనే భారమే శాము.' అంటూ పలువురు భక్తులు ఆ కలియుగ నాథుడిని మొక్కుకున్నారు. అనంతరం వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కేంద్రాలకు తరలివెళ్లారు. శనివారం రాత్రి నుంచి రెండో విడత టోకెన్ల జారీ ప్రారంభమైంది.

భయంభయంగానే..

మొదటి విడత వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటన భక్తులను కలవరపాటుకు గురిచేస్తోంది. శనివారం నుంచి రెండో విడత టోకెన్ల జారీ చేస్తుండడంతో పలువురు క్యూలైన్లోకి వెళ్దామా? వద్దా? అనే సందిగ్ధంలో పడ్డారు. తిరుపతి నగరంలో శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్‌లో టోకెన్లు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులు నాటి చేదు ఘటన గురించే చర్చించుకుంటున్నారు. తొక్కిసలాట ఘటన విషయంలో ప్రభుత్వం, టీటీడీ తీసుకున్న చర్యలపైనా విమర్శలు గుప్పిస్తున్నారు.

తప్పు కప్పిపుచ్చడానికి నానాతంటాలు

తొక్కిసలాట వెనుక కారణాలు ఏమిటని సామాన్యులను అడిగితే.. ఒకటే మాట చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం అనే మాటలే వినిపిస్తున్నాయి. జరిగిన పొరబాటును సరిదిద్దుకోవాల్సింది పోయి.. కప్పిపుచ్చేందుకు ఇతరులపై బురదజల్లడం పద్ధతి కాదని హితవు పలుకుతున్నారు. సీఎం చంద్రబాబు వస్తున్నారని రుయా మార్చురీలో ఉన్న మృతదేహాలకు హడావుడిగా పోస్టుమార్టం చేసి తరిమేశారు. అక్కడ చికిత్స పొందుతున్న వారిని స్విమ్స్, శ్రీపద్మావతి వైద్యకళాశాల ఆస్పత్రికి తరలించారు. ఆ తరువాత మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నారని తెలుసుకుని తిరుపతిలోని ఓ సినీ నిర్మాత ద్వారా వారిని డిశ్చార్జి చేసి పంపేందుకు ప్రయత్నాలు చేశారు. శ్రీపద్మావతి వైద్యకళాశాల ఆస్పత్రిలో చికిత్స పొందున్న బాధితులను మాజీ సీఎంని కలవకుండా చేసేందుకు కుట్రలు చేశారు.

వారిపై చర్యలు లేవా?

ముఖ్యమైన వారిని వదిలేసి సంబంధం లేని వారిపై చర్యలు తీసుకోవడాన్ని భక్తులు తప్పుబడుతున్నారు. తిరుమల వైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మరణించగా.. పలువురు గాయాలపాలైన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో మానవ తప్పిదం, అధికారుల అవగాహనా రాహిత్యం, సమన్వయం లేదనే విషయం స్పష్టమైంది. ఇందులో ముఖ్యంగా ఇంటెలిజెన్స్ వైఫల్యం ఉందని టీటీడీ చైర్మన్ వెల్లడించారు. ఆ తరువాత ఉద్దేశ పూర్వకంగా జరిగింది కాదన్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కుట్రకోణం ఉందన్నారు. ఇందులో పోలీసుల తప్పిదం లేదని చెబుతున్నారు. ఇలా ఎవరికి వారు పొంతన లేని వ్యాఖ్యలు చేస్తున్నారు. టీటీడీ చైర్మన్, ఈఓ, అదనపు ఈఓల మధ్య ఈగోలే కొంప ముంచాయని బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఈ విషయాల గురించి సీఎం చంద్రబాబుకు తెలిసినా.. ముగ్గురిని మందిలించి వదిలేయడాన్ని భక్తులు, టీటీడీ సిబ్బంది తప్పుబడుతున్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న జరిగిన తొక్కిసలాట కేవలం బైరాగపట్టెడ ఎంజీఎం స్కూల్లో మాత్రమే కాదు.. శ్రీనివాసం, విష్ణునివాసం, రామచంద్రపుష్కరిణి, ఇందిరామైదానం వద్ద తొక్కిసలాటలు జరిగాయి. ఆ తొక్కిసలాటల్లోనూ భక్తులు గాయపడ్డారు. అయితే ఆ కేంద్రాలకు ఇన్‌చార్జ్‌లుగా నియమించిన వారిపై ఎటువంటి చర్యలు లేవు.

ప్రభుత్వం పరిహారం ఇవ్వదా?

మృతిచెందిన వారిలో ఒక్కొక్కరికీ రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అదే విధంగా టీటీడీ కూడా పరిహారం ఇస్తుందని ప్రకటించింది. బాధిత కుటుంబాలు ప్రభుత్వం రూ.25 లక్షలు, టీటీడీ రూ.25 లక్షలు ఇస్తుందని భావించారు. అయితే శనివారం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు టీటీడీ తరుపున బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు శనివారంలోపు పరిహారం చెక్కులు పంపిణీ చేయమన్నారని, అందుకే పంపిణీ చేసినట్టు టీటీడీ చైర్మన్ వివరించారు. ఆయన ప్రకటనతో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి పరిహారం ఇవ్వకపోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

క్లుప్తంగా

విద్యార్థి మృతదేహం లభ్యం



కొండూరుపాళెం వద్ద తీరానికి కొట్టుకు వచ్చిన భానుప్రకాష్ మృతదేహం

వాకాడు: సముద్రంలో గల్లంతైన మరో విద్యార్థి ఇంగిలా భాను ప్రకాష్(18) మృతదేహం లభ్యమైంది. శనివారం మండలంలోని కొండూరుపాళెం సముద్ర తీరానికి కొట్టుకు రావడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. ఈ నెల 9వ తేదీన మల్లాంలోని ఓ ప్రయివేటు జూనియర్ కళాశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు వాకాడు మండలం, తూపిలిపాళెం సముద్ర తీరానికి వెళ్లారు. అక్కడ సరదాగా స్నానాలు ఆచరిస్తుండగా అందులో ఇద్దరు విద్యార్థులు గల్లంతయ్యారు. వాకాడు, దుగ్గరాజపట్నం మెరైన్ పోలీసులు, స్థానిక మత్స్యకారులు, బంధువులు విద్యార్థుల ఆచూకీ కోసం సముద్ర తీరాన తీవ్రంగా గాలించగా.. శుక్రవారం మామిడి లోకేష్ మృతదేహం లభించింది. మరో విద్యార్థి ఇంగిలాల భానుప్రకాష్(17) మృతదేహం కొండూరుపాళెం తీరానికి కొట్టుకు రావడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాలిరెడ్డిపాళెం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైట్‌కుప్పం, కొక్కుపాళెం గ్రామాల్లో విషాదం నెలకొంది. వాకాడు ఎస్‌ఐ నాగబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రామచంద్రయ్యశెట్టి

పాకాల: ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తిని వెనుక నుంచి లారీ ఢీకొన్న ఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసుల కథనం.. పేరసానిపల్లి పంచాయతీ, గుండ్లగుట్టపల్లి గ్రామానికి చెందిన రామచంద్రయ్యశెట్టి ద్విచక్ర వాహనంలో ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాల సమీపంలో వస్తుండగా వెనుక నుంచి లారీ ఢీకొంది. ఈ ఘటనలో రామచంద్రయ్యశెట్టి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గుర్తించి అతన్ని స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తీసుకెళ్లారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఉత్తమ సర్వీస్ లక్ష్యంగా ఎస్వీ మోటార్స్ సేవలు



శ్రీవేంకటేశ్వర మోటార్స్ అధినేత లోకనాథరెడ్డి

తిరుపతి కల్చరల్: వినియోగదారులకు ఉత్తమ సర్వీస్ అందించడమే లక్ష్యంగా శ్రీవేంకటేశ్వర మోటార్స్ ఎస్ఎంఎల్ ఐఎస్‌యూజెడ్‌యూ లిమిటెడ్ నిరంతరం కృషి చేస్తుందని ఎస్వీ మోటార్స్ అధినేత పి.లోకనాథరెడ్డి తెలిపారు. 2024 నుంచి తమ సంస్థ విజయవంతంగా 20 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో కస్టమర్ల మద్దతు మరువలేనిదన్నారు. భవిష్యత్‌లో కూడా నిబద్ధతతో కూడిన డోర్ స్టెప్ సర్వీస్ ద్వారా మరింత దగ్గరగా ఉండేందుకు కృషి చేస్తామన్నారు. కస్టమర్ల సహకారం మరింత అందిస్తూ తమ మెరుగైన సేవలను అందుకోవాలని కోరారు. కస్టమర్లందరూ సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు.

ఆశించిన రద్దీ ఏదీ?

- వైకుంఠ ఏకాదశి, ద్వాదశికి గణనీయంగా తగ్గిన రద్దీ
- భక్తుల తొక్కిసలాట నేపథ్యంలో వెలవెలబోతున్న కొండ



నిర్మానుష్యంగా ఉన్న క్యూకాంప్లెక్స్‌లోకి వెళ్లే క్యూ

తిరుమల: వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో పరిమిత సంఖ్యలోనే భక్తులకు టీటీడీ దర్శన భాగ్యం కల్పించింది. గతంలో పోల్చుకుంటే ఈ వైకుంఠ ఏకాదశికి 60,094 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ ఏడాది టికెట్లు జారీచేసిన సంఖ్య కంటే తక్కువ సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. కానుకల రూపంలో హుండీలో శ్రీవారికి రూ.2.45 కోట్లు సమర్పించారు. ఇక 14,906 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

గత ఏడాది ఇలా..

గత ప్రభుత్వ హయాంలో వైకుంఠ ద్వార దర్శనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించారు. తొక్కిసలాటలకు తావు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గత ఏడాది 23–12–2023న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవారిని 67,906 మంది దర్శించుకున్నారు. కానుకల రూపంలో హుండీలో శ్రీవారికి రూ.2.5 కోట్లు లభించాయి. 28,492 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

వరుసగా సెలవులొచ్చినా..

సెలవు దినాలు వస్తే తిరుమల భక్తజన సందోహంతో నిండిపోయేది. ఆలయ మాడ విధులు, క్యూలైన్లు అన్నీ భక్తులతో కిక్కిరిసిపోయేవి. శ్రీవారి దర్శనానికి సరాసరి 36 నుంచి 48 గంటల సమయం పట్టేది. వారాంతపు రద్దీ రోజుల్లో 85 వేల మందికి పైగా భక్తులు శ్రీవారిని దర్శించుకునేవారు. అయితే ఈ యేడు సంక్రాంతి సెలవులొచ్చినా తిరుమలలో ఆశించిన స్థాయిలో భక్తుల రద్దీ కానరావడం లేదు. సాధారణ రద్దీకన్నీ తక్కువగానే ఉంది. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రద్దీ అనుకున్న మేర కనిపించలేదు. ఆరుగురు భక్తులు మృతిచెందడం, ఏర్పాట్లలో అలసత్వం వెరసి కొండకు రావాలంటేనే భయమేస్తోందని పలువురు భక్తులు వాపోతున్నారు.



జీఎన్‌సీ టోల్‌గేట్ వద్ద ఖాళీగా ఉన్న లగేజీ కౌంటర్

పది శాతం తగ్గిన రద్దీ

గత ఏడాదితో పోల్చుకుంటే వైకుంఠ ఏకాదశికి ఈ ఏడాది 10 శాతం మేర భక్తులు తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాదిలో 7,906 మంది భక్తులకు అదనంగా శ్రీవారి దర్శన భాగ్యం దక్కింది.

అవి ఒట్టిమాటలేనా?

సామాన్యులకు పెద్ద పీట వేస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి ఆర్భాటం చేశారు. సామాన్యులకు గతంలో ఎన్నడూ జరగని విధంగా దర్శన భాగ్యం చేయిస్తామని ఊదరగొట్టారు. మూడు గంటల్లోపే శ్రీవారి దర్శనం అంటూ ఊరించారు. ఈ మేరకు భారీగా టోకెన్ల జారీ కౌంటర్ల వద్దకు చేరుకునేలా చేశారు. కానీ అక్కడ సరైన ఏర్పాట్లు చేయకపోవడం, భద్రతా లోపంతో భక్తుల ప్రాణాలు గాల్లో కలిసిపోయేలా చేశారు. ఈ నేపథ్యంలో అధికారుల ఆర్భాటం ప్రకటనల వరకే పరిమితమైందని పలువురు ఆరోపిస్తున్నారు.

తొక్కిసలాట నేపథ్యంలో..

ఇటీవల తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడంతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తిరుమలలో క్యూలైన్ పెరిగిందిం. టీటీడీ సౌకర్యాలను పటిష్టంగా చేయని కారణంగా మళ్లీ తోపులాట జరిగే అవకాశం ఉందని భక్తులు ఆందోళన చెందుతున్నారు. దీంతో స్వామి వారిని సాధారణ రోజుల్లో కన్నా తక్కువ మంది దర్శించుకుంటున్నారు.

సౌకర్యాలు కల్పించారా?

గతంలో పోల్చుకుంటే ఈ ఏడాది కనీస సౌకర్యాల కల్పనలో కూడా టీటీడీ నిర్లక్ష్యం వచ్చింది. సామాన్య భక్తులకు సేవ చేయాల్సింది పోయిం.. వీఐపీ సేవలకే పరిమితమైంది. అధికారులు కనీసం సామాన్య భక్తుల వద్దకు వచ్చి సౌకర్యాలపై అడిగి దాఖలాలు లేవు. మూడు గంటల్లో దర్శనం అని చెప్పిన అధికారులుం క్యూలోకి వెళ్లాకం 6 నుంచి 7 గంటల వరకు కంపార్ట్‌మెంట్లలో కూర్చోబెట్టారు. కనీసం తాగునీరు కూడా ఇవ్వలేదు.

ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్ట్



స్మగ్లర్ల అరెస్ట్ చూపుతున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

తిరుపతి మంగళం : తిరుపతి శేషాచలంలో మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ముగ్గురు స్మగ్లర్లను శనివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి నేతృత్వంలో ఆర్‌ఐ (ఆపరేషన్స్) కె.సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వై.విశ్వనాథ్ బృందం శనివారం తిరుపతి రేంజ్‌లోని ఫారెస్ట్ బీటు పరిధిలో కూంబింగ్ చేపట్టారు. తెల్లవారుజామున ముగ్గురు వ్యక్తులు, ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టగా దుంగలను పడేసి పారిపోయే ప్రయత్నం చేశారు. టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి మూడు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిని తమిళనాడుకు చెందిన వారిగా గుర్తించారు. వారిని తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు.

పుస్తక విక్రయ ప్రదర్శనశాల ప్రారంభం



పుస్తకాల విక్రయ ప్రదర్శనశాలను సందర్శిస్తున్న అతిథులు, సాహితీ వేత్తలు, సందర్శకులు

తిరుపతి కల్చరల్: జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ద్వారా పాఠకులకే కాకుండా వర్తమాన, పాత తరం రచయితల ప్రతిభ వైదుష్యం బోధపడుతుందని శ్వేవ పూర్వ సంచాలకుడు భూమన్ తెలిపారు. తిరుపతి జిల్లా రచయితల సంఘం ఏర్పాటు చేసిన సగం ధరలకే పుస్తక విక్రయ ప్రదర్శన శాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాన్ని స్ఫూర్తిగా స్వీకరించాలని కోరారు. పుస్తక ప్రదర్శనకు విశేష స్పందన లభించిందని రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సాకం నాగరాజు, మన్నవ గంగాధరప్రసాద్ తెలిపారు. ఆదివారం కూడా ఈ సగం ధరకే పుస్తక విక్రయ ప్రదర్శనశాల ఉంటుందన్నారు. రచయితలు యువశ్రీ మురళి, నాగులూరి దయాకర్, పేరూరు బాలసుబ్రమణ్యం, నెమిలేటి కిట్టన్న, వెంకటాచలపతి, మల్లేశ్వరరావు రామచంద్రారెడ్డి, వివేక్, అశోక్ వర్ధన్, గురుశెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్

- రూ.20 లక్షల విలువ చేసే 9 మోటార్ బైక్‌లు స్వాధీనం



బైక్ దొంగలను అరెస్ట్ చూపుతున్న సీఐ బాబి , ఐడీ పార్టీ పోలీసులు

నాయుడుపేటటౌన్: చెడు వ్యసనలకు బానిసలై దొంగతనాలకు అలవాటు పడ్డ ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను ప్రత్యేక నిఘా పెట్టి శనివారం అరెస్టు చేసినట్లు సీఐ ఎం.బాబి వెల్లడించారు. వీరి వద్ద నుంచి సుమారు రూ.20 లక్షల విలువ చేసే 9 మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద నిందితులను హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. పట్టణంలో తరచూ మోటార్ బైక్‌లు చోరీకి గురవుతుండడంతో నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు సారథ్యంలో సీఐతో పాటు ఐడీ పార్టీ పోలీసులతో ప్రత్యేక నిఘా పెట్టినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో శనివారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామ సమీపంలో బిరదవాడ జాతీయ రహదారి వద్ద ఇద్దరు వ్యక్తులు మోటార్ బైక్‌లలో అనుమానాస్పదంగా నిలుచుకుని ఉండడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. నాయుడుపేట పట్టణంలోని అమరాగార్డెన్ వీధికి చెందిన షేక్ సమీఉల్లా, తమిళనాడులోని గుమ్మడిపూండి ప్రాంతానికి చెందిన బీ.అర్జున్ అలియాస్ జబ్బరాజ్‌లుగా గుర్తించారు. వీరిద్దరితో పాటు తమిళనాడుకు చెందిన రమేష్ అనే వ్యక్తి ముగ్గురూ కలిసి కొత్త మోటార్ బైక్‌లను తమిళనాడు, నాయుడుపేట ప్రాంతాల్లో చోరీలు చేసేవారు. తమిళనాడు బైక్‌లు ఆంధ్రాలో, ఆంధ్రాలో దొంగలించిన వాటిని తమిళనాడు ప్రాంతాల్లో విక్రయించేవారు. ఈ క్రమంలో నిందితులు చోరీకి పాల్పడిన 9 మోటార్ బైక్‌లను విక్రయానికి సిద్ధం చేసి ఉండడాన్ని గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు. వీటి విలువ సుమారు రూ.20 లక్షల వరకు ఉంటుందన్నారు. ఇందులో నాలుగు బైక్‌లు నాయుడుపేట ప్రాంతంలో చోరీకి గురైనవని తెలిపారు. మిగిలిన ఐదు బైక్‌లు తమిళనాడు ప్రాంతానికి చెందినవిగా గుర్తించారు. పరారీలో ఉన్న తమిళనాడుకు చెందిన రమేష్‌ను పట్టుకునేందుకు నిఘా పెట్టినట్లు తెలిపారు. దొంగలను చాకచక్యంగా పట్టుకున్న సీఐతో పాటు ఐడీ పార్టీ పోలీసులను డీఎస్పీ చెంచుబాబు అభినందించారు. వాహనాదారులు ఇళ్ల వద్ద పార్కింగ్ చేసే సమయాల్లో జాగ్రత్తలు పాటించాలని సీఐ సూచించారు. ఎవరన్నా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తుంటే 94407 96357కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.



నిందితుల వద్ద నుంచి రికవరీ చేసిన మోటార్ బైక్‌ల వద్ద సీఐ బాబి, ఐడీ పార్టీ పోలీసులు

తప్పిన ప్రమాదం

- నీటికుంటలోకి దూసుకెళ్లిన బస్సు



పొలంలోకి దూసుకెళ్లిన బస్సు



బస్సులో నుంచి దిగుతున్న ప్రయాణికులు

శ్రీకాళహస్తి: బ్రేక్‌ఫెయిల్ కావడంతో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి నీటికుంటలోకి దూసుకెళ్లింది. ఈ ఘటన తొట్టంబేడు మండలం, బోనుపల్లి యానాది కాలనీ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. శ్రీకాళహస్తి పట్టణం నుంచి బోనుపల్లి గ్రామానికి పల్లెవెలుగు బస్సు సాయంత్రం 5.30 గంటలకు 30 మంది ప్రయాణికులతో బయల్దేరింది. మరో రెండు కిలోమీటర్లలో గమ్యస్థానానికి చేరుతుందనగా.. బోనుపల్లి యానాది కాలనీ వద్ద బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపు తప్పి బస్సు నీటికుంటలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో పెద్దశబ్దం వచ్చింది. అక్కడే క్రికెట్ ఆడుతున్న యువత అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

ఘనంగా శ్రీసిటీ ట్రిపుల్ ఐటీ స్నాతకోత్సవం



పట్టాలు ప్రదానం చేస్తున్న అతిథులు



స్నాతకోత్సవంలో అతిథులు, నిర్వాహకులు

- ముఖ్య అతిథిగా హాజరైన ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్
- 298 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం

శ్రీసిటీ (వరదయ్యపాళెం): శ్రీసిటీలోని ట్రిపుల్ ఐటీ కళాశాల 2024 స్నాతకోత్సవం శనివారం సందడి వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో 298 మంది విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ శ్రీసిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎంవీ కార్తికేయన్ పట్టాలను ప్రదానం చేశారు. ఐఐటీ చైర్‌పర్సన్ జోహో కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, సీఈఓ డాక్టర్ శ్రీధర్ వెంబూ వర్చువల్‌గా సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ముఖ్యఅతిథిగా ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, క్యాటర్‌పిల్లర్ టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ భువన్ ఆనందకృష్ణన్, ఏడబ్ల్యూఎస్ ఇండియా చీఫ్ టెక్నాలజిస్ట్ శాలినీ కపూర్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కార్తికేయన్ 2023–24 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను సమర్పించారు. విద్యా పరిశోధన, క్రీడా రంగాలను తమ సంస్థ సాధించిన విషయాలను వివరించారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంలో ప్రావీణ్యాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. మనిషి విజయం సాధించాలంటే ఆసక్తి, నిబద్ధత, ప్రావీణ్యం, సంకల్పం, ఏకాగ్రత, నేర్చుకునే సామర్థ్యం వంటి ఆరు ముఖ్య లక్షణాలు అవసరమని ఇస్రో చైర్మన్ వివరించారు. వినయం, నిజాయితీ, సమగ్రత, వృత్తిపరంగా వ్యక్తిగత జీవితంలో ఎంతో అవసరమని ఆయన గుర్తుచేశారు. ఈ స్నాతకోత్సవంలో ఐదుగురికి పీహెచ్‌డీ, ఇద్దరికి ఎంఎస్, మరో ఇద్దరికి ఎంటెక్, 298 మందికి బీటెక్ పట్టాలను ప్రదానం చేశారు.

సాక్షి తిరుపతి
ఆదివారం, 12, జనవరి, 2025



ఆశించిన రద్దీ ఏదీ?

తిరుమలలో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల సందర్భంగా భక్తులు స్వామివారిని అంతంతమాత్రంగానే దర్శించుకున్నారు. - 8లో



ట్రిపుల్ ఐటీ స్నాతకోత్సవం

శ్రీసిటీలోని ట్రిపుల్ ఐటీ కళాశాల స్నాతకోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. - 8లో



సహస్ర దీపాలంకరణ సేవ

తిరుమల : తిరుమలలో సహస్ర దీపాలంకరణ సేవ వైభవంగా సాగింది. పద్మశ్రీ డాక్టర్ శోభారాజు బృందం సంకీర్తనలతో అలరించారు.

న్యూస్‌రీల్

ఎస్వీ వేద పరిరక్షణ ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం

తిరుమల: హైదరాబాద్‌కు చెందిన సాయి రాఘవేంద్ర నిర్మాణ సంస్థ చైర్మన్ ఎం.జనార్ధన్ అనే భక్తుడు టీటీడీ శ్రీవేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్ట్‌కు రూ.10,00,116 విరాళం ఇచ్చారు. శనివారం తిరుమలలోని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు క్యాంప్ కార్యాలయంలో విరాళానికి సంబంధించిన చెక్ ను ఆయనకు అందజేశారు.

తిరుపతి జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీగా మణికంఠ



తిరుపతి క్రైం: తిరుపతి జిల్లా ఇన్చార్జ్ ఎస్పీగా చిత్తూరు జిల్లా ఎస్పీ వియస్ మణికంఠ చందోలు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఇక్కడ పని చేస్తున్న జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు బదిలీ అవ్వడంతో మణికంఠకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు ఉత్తర్వులు జారీచేశారు.

20 సూత్రాల కార్యక్రమాన్ని పటిష్టం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న 20 సూత్రాల విభాగ చైర్మన్ లంకా దినకర్

తిరుపతి అర్బన్: జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలి ఆ విభాగానికి చెందిన చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో 20 సూత్రాల కార్యక్రమం అమలుపై ఆయన కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌తో పాటు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, తిరుమలకు విచ్చేసే భక్తులకు, పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, స్మార్ట్ సిటీగా తిరుపతి అభివృద్ధిపై చర్చించారు. ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యం వికసిత భారత్ 2047గా వెల్లడించారు. టీటీడీ బోర్డ్ మెంబర్ భానుప్రకాష్‌రెడ్డి, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

తిరుపతి అర్బన్: సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదివారం తిరుపతికి విచ్చేయనున్న నేపథ్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఆయన సీఎం ఏర్పాట్లపై జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ మణికంఠ చందోలుతో కలసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 3.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారని చెప్పారు. తర్వాత తిరుచానూరు సమీపంలో ఏజీఅండ్‌పీ సంస్థ వారు వినియోగదారులకు ఏర్పాటు చేసిన పీఎన్‌జీ గృహ గ్యాస్ కనెక్షన్లను ప్రారంభిస్తారని తెలిపారు. అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, వెంకటరావు, శ్రీనివాసరావు, ఆర్డీఓ కిరణ్మయి, రామ్మోహన్, జిల్లా అధికారులు, విమానాశ్రయ అధికారులు పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్ల పరిశీలన

రేణిగుంట: సీఎం చంద్రబాబునాయుడు ఆదివారం తిరుచానూరుకు రానున్న నేపథ్యంలో శనివారం రేణిగుంట విమానాశ్రయంలో ముందస్తు భద్రత లైజన్ సమావేశం నిర్వహించి ఏర్పాట్లను కలెక్టర్ వెంకటేశ్వర్ పరిశీలించారు. ఆయన జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

వడ్డె ఓబన్న పోరాటం చిరస్మరణీయం



స్వాతంత్య్ర సమర యోధుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకల్లో కలెక్టర్, జేసీ, అధికారులు

తిరుపతి అర్బన్: స్వాతంత్య్ర సమర యోధుడు వడ్డె ఓబన్న పోరాటాలు చిరస్మరణీయమని 20 సూత్రాల ప్రోగ్రాం చైర్ పర్సన్ లంకా దినకర్, కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శనివారం వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. జేసీ శుభం బన్సల్‌తోపాటు డీఆర్వో నరసింహులు హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ, వడ్డె ఓబన్న పోరాటాలను గుర్తుచేశారు. నంద్యాల జిల్లా, సంజామల మండలంలోని నొస్సం గ్రామంలో నివసిస్తున్న వడ్డె సుబ్బన్న సుబ్బమ్మ దంపతులకు 1807లో వడ్డే ఓబన్న జన్మించారని తెలిపారు. వడ్డె ఓబన్న బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి చంద్రశేఖర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, వివిధ సంఘాల బీసీ నాయకులు పాల్గొన్నారు.



తెప్పపై కనువిందు

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వరస్వామి స్వామి తెప్పోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం రాత్రి శ్రీకామాక్షి అమ్మవారు తెప్పపై విహరిస్తూ భక్తులను కనువిందు చేశారు. విద్యుద్దీపాలంకరణతో సుందరంగా అలకరించిన తెప్పపై ఆశీనులైన శ్రీకామాక్షి అమ్మవారు కపిలతీర్థం పుష్కరిణిలో ఏడు చుట్లు తిరిగి చూపరులను ఆకట్టుకున్నారు. అమ్మవారికి భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆలపించిన భక్తి సంకీర్తనలు అలరించాయి. ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా తెప్పోత్సవం



తిరుమలలో వైకుంఠ ద్వాదశి సందర్భంగా చక్రస్నానాన్ని వైభవంగా నిర్వహించారు. శనివారం తెల్లవారు జామున శ్రీసుదర్శన చక్రత్తాళ్వార్‌ను శ్రీవారి పుష్కరిణికి తీసుకొచ్చి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం చక్రత్తాళ్వార్‌కు ఆగమోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. - తిరుమల



పండుగ ఆఫర్లు.. స్తంభించిన కొనుగోళ్లు

గత ఐదేళ్లు సందడిగా సాగిన సంక్రాంతి ఈ యేడు వెలవెలబోతోంది. పండగ సందర్భంగా పసిడి, వస్త్ర, హోల్ సేల్ దుకాణాలు బంపర్ ఆఫర్లు ప్రకటించినా ఫలితం లేకుండా పోయింది. చేతిలో చిల్లి గవ్వలేక ప్రజలు దిక్కులు చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. వడ్డీలకు తెచ్చిన సంక్రాంతి సరంజామా అమ్ముడు పోక వ్యాపారులు కుమిలి పోవాల్సి వస్తోంది. గత ప్రభుత్వంలో టంచన్‌గా సంక్షేమ పథకాలు అందడంతో ప్రజల చేతిలో ఎప్పుడూ లక్ష్మీదేవి కళకళలాడుతూ నాట్యం చేసేది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా.. సంక్షేమ పథకాలు పూర్తిగా అటకెక్కించడంతో కాళ్లు కడుపులో ముడుచుకుని డొక్కలు మాడ్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలోనే పల్లె.. పట్నం తేడా లేకుండా వ్యాపారులు తీవ్ర నష్టాల ఊబిలో కూరుకుపోవాల్సిన పరిస్థితి తలెత్తింది.

- జిల్లాలో వెలవెలబోతున్న వ్యాపారాలు
- బంపర్ ఆఫర్లు ప్రకటించినా 70 శాతం మేర పడిపోయిన విక్రయాలు
- చేతిలో చిల్లిగవ్వలేక దిక్కులు చూస్తున్న ప్రజలు
- గత ఏడాది క్రమంతప్పకుండా సంక్షేమ పథకాలు
- కూటమి ప్రభుత్వంలో అందని 'సంక్షేమం'
- అప్పులు చేయాల్సిన పరిస్థితి అంటూ నిట్టూర్పులు
- భారీ నష్టాలు తప్పవంటున్న వ్యాపారులు

తిరుపతి సిటీ: జిల్లాలో సంక్రాంతి కళ తప్పింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు నెలలు గడుస్తున్నా ఒక్క సంక్షేమ పథకం ప్రజలకు అందకపోవడంతో నానా ఒక్కట్లు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి, రైతు భరోసా, ఆసరా, చేయూత, వాహన మిత్ర, కాపు నేస్తం, విద్య, వసతి దీవెన వంటి పథకాలకు సంబంధించిన నగదు నేరుగా కుటుంబంలోని మహిళల పేరుతో క్రమం తప్పకుండా జమ చేసేవారు. పండగలకు కావలసిన సామగ్రికి కొదవలేకుండా సంతోషంగా సంక్రాంతిని జరుపుకునేవారు. తిరుపతి జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో అన్ని రకాల దుకాణాలు సంక్రాంతి సందడితో కళకళలాడుతుండేవి. ప్రస్తుతం ఆ పరిస్థితిలేదు. తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, చంద్రగిరి, సత్యవేడు, గూడూరు, సూళ్లూరుపేట పట్టణాలలో వస్త్ర దుకాణాలు, నిత్యావసరాల హోల్‌సేల్, రీటైల్ దుకాణాల్లో వ్యాపారం 70 శాతం మేర తగ్గిపోయింది. ఈ ఏడాది సంక్రాంతికి భారీ నష్టాలు తప్పవంటూ వ్యాపారులు వాపోతున్నారు.

ఆఫర్లతో ఆకట్టుకున్నా వ్యాపారం నిల్

జిల్లాలోని వస్త్ర దుకాణాలు, ఎలక్ట్రానిక్, మొబైల్, హోంనీడ్స్, ఫర్నిచర్, ద్విచక్ర, కార్ల షోరూంలు, పేరొందిన సూపర్ మార్కెట్లు సంక్రాంతి అమ్మకాలను పెంచుకునేందుకు చేసిన ప్రయత్నాలు పనిచేయలేదు. సంక్రాంతి స్పెషల్ ఆఫర్లు అంటూ భారీ డిస్కౌంట్లు, వన్ ప్లస్ వన్ ఆఫర్లు, 50 నుంచి 70శాతం డిస్కౌంట్ ఆన్ సేల్స్ ఆఫర్లతో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అలాగే కొనుగోలుపై స్క్రాచ్ కార్డ్స్, గిఫ్ట్ ఐటమ్స్, బంపర్ డ్రాలో కిలో బంగారం, వెండి, కార్లు, ద్విచక్ర వాహనాలు గెలుచుకోండి అంటూ... దుకాణదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా అమ్మకాల శాతం పెరగలేదు. ఈ ఏడాది సంక్రాంతికి భారీ నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందంటూ వాపారులు వాపోతున్నారు.

గణనీయంగా పడిపోయిన అమ్మకాలు



"తిరుపతిలో గత పదేళ్లుగా వస్త్ర దుకాణం నడుపుతున్నాం. ప్రతి సంక్రాంతి పండుగ నెలలో రోజుకు రూ.2లక్షల వరకు వ్యాపారం జరిగేది. ఈ ఏడాది పండుగ నెలలో రోజుకు రూ.25వేలు కూడా దాటడం లేదు. గుజరాత్, బెంగళూరు, చెన్నై నుంచి భారీ ఎత్తున పెట్టుబడి పెట్టి పలు వెరైటీ వస్త్రాలు తీసుకొచ్చాం. డిస్కౌంట్లు, బంపర్ ఆఫర్లు ప్రకటించాం. కానీ ప్రయోజనం లేదు. ప్రజల చేతులల్లో నగదు చెలామణి లేదు. ఈ ఏడాది నష్టాలు తప్పవు.
– శ్రీనివాసన్, వస్త్రవ్యాపారి, తిరుపతి

గ్రామాల్లో పరిస్థితి దారుణం



"సంక్రాంతి అంటేనే గ్రామీణ పల్లెల్లో కోలాహలం నెలకొంటుంది. అలాంటిది ఈ ఏడాది అటువంటి పరిస్థితి కనబడలేదు. రైతుకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందలేదు. అన్నదాత సుఖీభవ అన్నారు. ఇంతవరకు ఆ ఊసే లేదు. చాలామంది నా లాంటి చిన్నకారు రైతులు అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితిలో పండుగ ఎలా చేసుకోవాలి. మా పిల్లలు చెన్నైలో బీటెక్ చేస్తున్నారు. పండుగకు వచ్చారు. పిల్లలకు కొత్త బట్టలు కూడా తీసివ్వలేకపోతున్నాం.
– వెంకట చెంచయ్య, రైతు, శ్రీకాళహస్తి

వ్యాపారం అంతంత మాత్రమే



"సంక్రాంతి ఆఫర్లతో ఎలక్ట్రానిక్స్ వస్తువులు, టీవీ, మొబైల్స్ దుకాణాలు కళకళలాడేవి. కానీ ఈ ఏడాది వెలవెలబోతున్నాయి. తూతూమంత్రంగా వ్యాపారం జరుగుతోంది. గత ఏడాది మా షాపులో మొబైల్ వ్యాపారం లక్షల్లో ఉండేది. ఈ ఏడాది ఇప్పటి వరకు కేవలం ఐదు మొబైల్స్ మాత్రమే విక్రయించామంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి సంక్రాంతి భవిష్యత్‌లో వస్తే ఇక వ్యాపారులు షట్టర్ క్లోజ్ చేసుకోవాల్సిందే.
– రమేష్, మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ దుకాణం యజమాని, తిరుపతి

నష్టాలు తప్పవు



"సంక్రాంతి అంటే నూతన వస్త్రాలు ధరించని పేద కుటుంబం రాష్ట్రంలో ఉండ దు. అలాంటిది ఈ ఏడాది వస్త్ర వ్యాపారం పూర్తిగా నిర్వీర్యమైంది. బెంగళూరు, చెన్నై నుంచి రెడిమేడ్స్, జాబీ డ్రస్సులు తీసుకొచ్చి రోడ్డుపైన అమ్ముతున్నాను. కొన్న ధరకే విక్రయిస్తున్నా ప్రజలు మొగ్గు చూపడం లేదు. గత ఏడాది ప్రజలు ఎగబడి కొనుగోలు చేశారు. గతంలో రోజుకు రూ.20వేల వరకు వ్యాపారం జరిగేది. ఈ ఏడాది రోజుకు ఒక్క డ్రస్ కూడా అమ్మలేక పోతున్నాం. అప్పులకు వడ్డీ సైతం కట్టే పరిస్థితి లేదు.
– గిరి, రెడీమెడ్ డ్రస్సులు విక్రయిస్తున్న చిరువ్యాపారి, కేటీ రోడ్డు తిరుపతి

రోజుకు డజన్ గాజులు కూడా అమ్మడం లేదు



"నగరంలో మహిళలు బ్యాంగిల్స్ కోసం ఎగబడే వారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి లేటెస్ట్ మోడల్ బ్యాంగిల్స్ తెచ్చాను. కనీసం రోజుకు డజన్ బ్యాంగిల్స్ కూడా అమ్మడమే కష్టంగా ఉంది. గత ఏడాది బ్యాంగిల్స్ తెచ్చినవి తెచ్చినట్టే అమ్మేసేదాన్ని. బాబు ప్రభుత్వంలో ఒక్క పథకం కూడా పేదలకు అందలేదు. నగదు చేతిలో లేకపోవడంతో మహిళలు ఒట్టిచేతులతో మిగిలారు.
– డీ.జీవలక్ష్మి, బ్యాంగిల్స్ దుకాణ యాజమాని, తిరుపతి

నీవే దిక్కు స్వామీ!

- ప్రారంభమైన రెండో విడత టోకెన్ల పంపిణీ
- బిక్కుబిక్కుమంటూనే కౌంటర్లలోకి భక్తులు
- కలవరపెడుతున్న తొక్కిసలాట ఘటన
- మూడు చోట్లే వైకుంఠ ద్వార దర్శ టోకెన్లు పంపిణీ
- మృతుల కుటుంబాలకు పరిహారం టీటీడీ నుంచేనా? ప్రభుత్వం ఇవ్వదా?



విష్ణు నివాసంలో శనివారం రాత్రి టోకన్లు తీసుకుంటున్న భక్తులు

సాక్షి ప్రతినిధి, తిరుపతి: 'నిను చూసి తరించాలని.. నీ సేవతో పులకించాలని తరలి వచ్చాము. మా యోగక్షేమాలు నీపైనే భారమేశాము.' అంటూ పలువురు భక్తులు ఆ కలియుగ నాథుడిని మొక్కుకున్నారు. అనంతరం వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కేంద్రాలకు తరలివెళ్లారు. శనివారం రాత్రి నుంచి రెండో విడత టోకెన్ల జారీ ప్రారంభమైంది.

భయంభయంగానే..

మొదటి విడత వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటన భక్తులను కలవరపాటుకు గురిచేస్తోంది. శనివారం నుంచి రెండో విడత టోకెన్ల జారీ చేస్తుండడంతో పలువురు క్యూలైన్లోకి వెళ్దామా? వద్దా? అనే సందిగ్ధంలో పడ్డారు. తిరుపతి నగరంలో శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్‌లో టోకెన్లు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులు నాటి చేదు ఘటన గురించే చర్చించుకుంటున్నారు. తొక్కిసలాట ఘటన విషయంలో ప్రభుత్వం, టీటీడీ తీసుకున్న చర్యలపైనా విమర్శలు గుప్పిస్తున్నారు.

వారిపై చర్యలు లేవా?

ముఖ్యమైన వారిని వదిలేసి సంబంధం లేని వారిపై చర్యలు తీసుకోవడాన్ని భక్తులు తప్పుబడుతున్నారు. తిరుమల వైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మరణించగా.. పలువురు గాయాలపాలైన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో మానవ తప్పిదం, అధికారుల అవగాహనా రాహిత్యం, సమన్వయం లేదనే విషయం స్పష్టమైంది. ఇందులో ముఖ్యంగా ఇంటెలిజెన్స్ వైఫల్యం ఉందని టీటీడీ చైర్మన్ వెల్లడించారు. ఆ తరువాత ఉద్దేశ పూర్వకంగా జరిగింది కాదన్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కుట్రకోణం ఉందన్నారు. ఇందులో పోలీసుల తప్పిదం లేదని చెబుతున్నారు. ఇలా ఎవరికి వారు పొంతన లేని వ్యాఖ్యలు చేస్తున్నారు. టీటీడీ చైర్మన్, ఈఓ, అదనపు ఈఓల మధ్య ఈగోలే కొంప ముంచాయని బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఈ విషయాల గురించి సీఎం చంద్రబాబుకు తెలిసినా.. ముగ్గురిని మందలించి వదిలేయడాన్ని భక్తులు, టీటీడీ సిబ్బంది తప్పుబడుతున్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న జరిగిన తొక్కిసలాట కేవలం బైరాగపట్టెడ ఎంజీఎం స్కూల్లో మాత్రమే కాదు.. శ్రీనివాసం, విష్ణునివాసం, రామచంద్రపుష్కరిణి, ఇందిరామైదానం వద్ద తొక్కిసలాటలు జరిగాయి. ఆ తొక్కిసలాటల్లోనూ భక్తులు గాయపడ్డారు. అయితే ఆ కేంద్రాలకు ఇన్‌చార్జ్‌లుగా నియమించిన వారిపై ఎటువంటి చర్యలు లేవు.

తప్పు కప్పిపుచ్చడానికి నానాతంటాలు

తొక్కిసలాట వెనుక కారణాలు ఏమిటని సామాన్యులను అడిగితే.. ఒకటే మాట చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం అనే మాటలే వినిపిస్తున్నాయి. జరిగిన పొరబాటును సరిదిద్దుకోవాల్సింది పోయి.. కప్పిపుచ్చేందుకు ఇతరులపై బురదజల్లడం పద్ధతి కాదని హితవు పలుకుతున్నారు. సీఎం చంద్రబాబు వస్తున్నారని రుయా మార్చురీలో ఉన్న మృతదేహాలకు హడావుడిగా పోస్టుమార్టం చేసి తరిమేశారు. అక్కడ చికిత్స పొందుతున్న వారిని స్విమ్స్, శ్రీపద్మావతి వైద్యకళాశాల ఆస్పత్రికి తరలించారు. ఆ తరువాత మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నారని తెలుసుకుని తిరుపతిలోని ఓ సినీ నిర్మాత ద్వారా వారిని డిశ్చార్జి చేసి పంపేందుకు ప్రయత్నాలు చేశారు. శ్రీపద్మావతి వైద్యకళాశాల ఆస్పత్రిలో చికిత్స పొందున్న బాధితులను మాజీ సీఎంని కలవకుండా చేసేందుకు కుట్రలు చేశారు.

ప్రభుత్వం పరిహారం ఇవ్వదా?

మృతిచెందిన వారిలో ఒక్కొక్కరికీ రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అదే విధంగా టీటీడీ కూడా పరిహారం ఇస్తుందని ప్రకటించింది. బాధిత కుటుంబాలు ప్రభుత్వం రూ.25 లక్షలు, టీటీడీ రూ.25 లక్షలు ఇస్తుందని భావించారు. అయితే శనివారం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు టీటీడీ తరుపున బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు శనివారంలోపు పరిహారం చెక్కులు పంపిణీ చేయమన్నారని, అందుకే పంపిణీ చేసినట్టు టీటీడీ చైర్మన్ వివరించారు. ఆయన ప్రకటనతో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి పరిహారం ఇవ్వకపోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

క్లుప్తంగా

విద్యార్థి మృతదేహం లభ్యం



కొండూరుపాళెం వద్ద తీరానికి కొట్టుకు వచ్చిన భానుప్రకాష్ మృతదేహం

వాకాడు: సముద్రంలో గల్లంతైన మరో విద్యార్థి ఇంగిలా భాను ప్రకాష్(18) మృతదేహం లభ్యమైంది. శనివారం మండలంలోని కొండూరుపాళెం సముద్ర తీరానికి కొట్టుకు రావడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. ఈ నెల 9వ తేదీన మల్లాంలోని ఓ ప్రయివేటు జూనియర్ కళాశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు వాకాడు మండలం, తూపిలిపాళెం సముద్ర తీరానికి వెళ్లారు. అక్కడ సరదాగా స్నానాలు ఆచరిస్తుండగా అందులో ఇద్దరు విద్యార్థులు గల్లంతయ్యారు. వాకాడు, దుగ్గరాజపట్నం మెరైన్ పోలీసులు, స్థానిక మత్స్యకారులు, బంధువులు విద్యార్థుల ఆచూకీ కోసం సముద్ర తీరాన తీవ్రంగా గాలించగా.. శుక్రవారం మామిడి లోకేష్ మృతదేహం లభించింది. మరో విద్యార్థి ఇంగిలాల భానుప్రకాష్(17) మృతదేహం కొండూరుపాళెం తీరానికి కొట్టుకు రావడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాలిరెడ్డిపాళెం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైట్‌కుప్పం, కొక్కుపాళెం గ్రామాల్లో విషాదం నెలకొంది. వాకాడు ఎస్‌ఐ నాగబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రామచంద్రయ్యశెట్టి

పాకాల: ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తిని వెనుక నుంచి లారీ ఢీకొన్న ఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసుల కథనం.. పేరసానిపల్లి పంచాయతీ, గుండ్లగుట్టపల్లి గ్రామానికి చెందిన రామచంద్రయ్యశెట్టి ద్విచక్ర వాహనంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల సమీపంలో వస్తుండగా వెనుక నుంచి లారీ ఢీకొంది. ఈ ఘటనలో రామచంద్రయ్యశెట్టి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గుర్తించి అతన్ని స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తీసుకెళ్లారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఉత్తమ సర్వీస్ లక్ష్యంగా ఎస్వీ మోటార్స్ సేవలు



శ్రీవేంకటేశ్వర మోటార్స్ అధినేత లోకనాథరెడ్డి

తిరుపతి కల్చరల్: వినియోగదారులకు ఉత్తమ సర్వీస్ అందించడమే లక్ష్యంగా శ్రీవేంకటేశ్వర మోటార్స్ ఎస్‌ఎంఎల్ ఐఎస్‌యూజెడ్‌యూ లిమిటెడ్ నిరంతరం కృషి చేస్తుందని ఎస్వీ మోటార్స్ అధినేత పి.లోకనాథ రెడ్డి తెలిపారు. 2024 నుంచి తమ సంస్థ విజయవంతంగా 20 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో కస్టమర్ల మద్దతు మరువలేనిదన్నారు. భవిషత్‌లో కూడా నిబద్ధతతో కూడిన డోర్ స్టెప్ సర్వీస్ ద్వారా మరింత దగ్గరగా ఉండేందుకు కృషి చేస్తామన్నారు. కస్టమర్ల సహకారం మరింత అందిస్తూ తమ మెరుగైన సేవలను అందుకోవాలని కోరారు. కస్టమర్లందరూ సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు.

ఆశించిన రద్దీ ఏదీ?

- వైకుంఠ ఏకాదశి, ద్వాదశికి గణనీయంగా తగ్గిన రద్దీ
- భక్తుల తొక్కిసలాట నేపథ్యంలో వెలవెలబోతున్న కొండ



నిర్మానుష్యంగా ఉన్న క్యూకాంప్లెక్స్‌లోకి వెళ్లే క్యూ

తిరుమల: వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో పరిమిత సంఖ్యలోనే భక్తులకు టీటీడీ దర్శన భాగ్యం కల్పించింది. గతంలో పోల్చుకుంటే ఈ వైకుంఠ ఏకాదశికి 60,094 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ ఏడాది టికెట్లు జారీచేసిన సంఖ్య కంటే తక్కువ సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. కానుకల రూపంలో హుండీలో శ్రీవారికి రూ.2.45 కోట్లు సమర్పించారు. ఇక 14,906 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

గత ఏడాది ఇలా..

గత ప్రభుత్వ హయాంలో వైకుంఠ ద్వార దర్శనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించారు. తొక్కిసలాటలకు తావు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గత ఏడాది 23-12-2023న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవారిని 67,906 మంది దర్శించుకున్నారు. కానుకల రూపంలో హుండీలో శ్రీవారికి రూ.2.5 కోట్లు లభించాయి. 28,492 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

వరుసగా సెలవులొచ్చినా..

సెలవు దినాలు వస్తే తిరుమల భక్తజన సందోహంతో నిండిపోయేది. ఆలయ మాడ వీధులు, క్యూలైన్లు అన్నీ భక్తులతో కిక్కిరిసి పోయేవి. శ్రీవారి దర్శనానికి సరాసరి 36 నుంచి 48 గంటల సమయం పట్టేది. వారాంతపు రద్దీ రోజుల్లో 85 వేల మందికి పైగా భక్తులు శ్రీవారిని దర్శించుకునేవారు. అయితే ఈ యేడు సంక్రాంతి సెలవులొచ్చినా తిరుమలలో ఆశించిన స్థాయిలో భక్తుల రద్దీ కానరావడం లేదు. సాధారణ రద్దీకన్నీ తక్కువగానే ఉంది. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రద్దీ అనుకున్న మేర కనిపించలేదు. ఆరుగురు భక్తులు మృతిచెందడం, ఏర్పాట్లలో అలసత్వం వెరసి కొండకు రావాలంటేనే భయమేస్తోందని పలువురు భక్తులు వాపోతున్నారు.



జీఎన్‌సీ టోల్‌గేట్ వద్ద ఖాళీగా ఉన్న లగేజీ కౌంటర్

పది శాతం తగ్గిన రద్దీ

గత ఏడాదితో పోల్చుకుంటే వైకుంఠ ఏకాదశికి ఈ ఏడాది 10 శాతం మేర భక్తులు తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాదిలో 7,906 మంది భక్తులకు అదనంగా శ్రీవారి దర్శన భాగ్యం దక్కింది.

అవి ఒట్టిమాటలేనా?

సామాన్యులకు పెద్ద పీట వేస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి ఆర్భాటం చేశారు. సామాన్యులకు గతంలో ఎన్నడూ జరగని విధంగా దర్శన భాగ్యం చేయిస్తామని ఊదరగొట్టారు. మూడు గంటల్లోపే శ్రీవారి దర్శనం అంటూ ఊరించారు. ఈ మేరకు భారీగా టోకెన్ల జారీ కౌంటర్ల వద్దకు చేరుకునేలా చేశారు. కానీ అక్కడ సరైన ఏర్పాట్లు చేయకపోవడం, భద్రతా లోపంతో భక్తుల ప్రాణాలు గాల్లో కలిసిపోయేలా చేశారు. ఈ నేపథ్యంలో అధికారుల ఆర్భాటం ప్రకటనల వరకే పరిమితమైందని పలువురు ఆరోపిస్తున్నారు.

తొక్కిసలాట నేపథ్యంలో..

ఇటీవల తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడంతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తిరుమలలో క్యూలైన్ పెరిగిందిం. టీటీడీ సౌకర్యాలను పటిష్టంగా చేయని కారణంగా మళ్లీ తోపులాట జరిగే అవకాశం ఉందని భక్తులు ఆందోళన చెందుతున్నారు. దీంతో స్వామి వారిని సాధారణ రోజుల్లో కన్నా తక్కువ మంది దర్శించుకుంటున్నారు.

సౌకర్యాలు కల్పించారా?

గతంలో పోల్చుకుంటే ఈ ఏడాది కనీస సౌకర్యాల కల్పనలో కూడా టీటీడీ నిర్లక్ష్యం వచ్చింది. సామాన్య భక్తులకు సేవ చేయాల్సింది పోయిం.. వీఐపీ సేవలకే పరిమితమైంది. అధికారులు కనీసం సామాన్య భక్తుల వద్దకు వచ్చి సౌకర్యాలపై అడిగి దాఖలాలు లేవు. మూడు గంటల్లో దర్శనం అని చెప్పిన అధికారులుం క్యూలోకి వెళ్లాకం 6 నుంచి 7 గంటల వరకు కంపార్ట్‌మెంట్లలో కూర్చోబెట్టారు. కనీసం తాగునీరు కూడా ఇవ్వలేదు.

ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్ట్



స్మగ్లర్ల అరెస్ట్ చూపుతున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

తిరుపతి మంగళం : తిరుపతి శేషాచలంలో మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ముగ్గురు స్మగ్లర్లను శనివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి నేతృత్వంలో ఆర్ఐ (ఆపరేషన్స్) కె.సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వై.విశ్వనాథ్ బృందం శనివారం తిరుపతి రేంజ్‌లోని ఫారెస్ట్ బీటు పరిధిలో కూంబింగ్ చేపట్టారు. తెల్లవారుజామున ముగ్గురు వ్యక్తులు, ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టగా దుంగలను పడేసి పారిపోయే ప్రయత్నం చేశారు. టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి మూడు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిని తమిళనాడుకు చెందిన వారిగా గుర్తించారు. వారిని తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు.

పుస్తక విక్రయ ప్రదర్శనశాల ప్రారంభం



పుస్తకాల విక్రయ ప్రదర్శనశాలను సందర్శిస్తున్న అతిథులు, సాహితీ వేత్తలు, సందర్శకులు

తిరుపతి కల్చరల్: జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన ద్వారా పాఠకులకే కాకుండా వర్తమాన, పాత తరం రచయితల ప్రతిభ వైదుష్యం బోధపడుతుందని శ్వేవ పూర్వ సంచాలకుడు భూమన్ తెలిపారు. తిరుపతి జిల్లా రచయితల సంఘం ఏర్పాటు చేసిన సగం ధరలకే పుస్తక విక్రయ ప్రదర్శన శాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాన్ని స్ఫూర్తిగా స్వీకరించాలని కోరారు. పుస్తక ప్రదర్శనకు విశేష స్పందన లభించిందని రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సాకం నాగరాజు, మన్నవ గంగాధరప్రసాద్ తెలిపారు. ఆదివారం కూడా ఈ సగం ధరకే పుస్తక విక్రయ ప్రదర్శనశాల ఉంటుందన్నారు. రచయితలు యువశ్రీ మురళి, నాగులూరి దయాకర్, పేరూరు బాలసుబ్రమణ్యం, నెమిలేటి కిట్టన్న, వెంకటాచలపతి, మల్లేశ్వరరావు రామచంద్రారెడ్డి, వివేక్, అశోక్ వర్ధన్, గురుశెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్

- రూ.20 లక్షల విలువ చేసే 9 మోటార్ బైక్‌లు స్వాధీనం



బైక్ దొంగలను అరెస్ట్ చూపుతున్న సీఐ బాబి , ఐడీ పార్టీ పోలీసులు

నాయుడుపేటటౌన్: చెడు వ్యసలకు బానిసలై దొంగతనాలకు అలవాటు పడ్డ ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను ప్రత్యేక నిఘా పెట్టి శనివారం అరెస్టు చేసినట్లు సీఐ ఎం.బాబి వెల్లడించారు. వీరి వద్ద నుంచి సుమారు రూ.20 లక్షల విలువ చేసే 9 మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద నిందితులను హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. పట్టణంలో తరచూ మోటార్ బైక్‌లు చోరీకి గురవుతుండడంతో నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు సారథ్యంలో సీఐతో పాటు ఐడీ పార్టీ పోలీసులతో ప్రత్యేక నిఘా పెట్టినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో శనివారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామ సమీపంలో బిరదవాడ జాతీయ రహదారి వద్ద ఇద్దరు వ్యక్తులు మోటార్ బైక్‌లలో అనుమానాస్పదంగా నిలుచుకుని ఉండడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. నాయుడుపేట పట్టణంలోని అమరాగార్డెన్ వీధికి చెందిన షేక్ సమీ ఉల్లా, తమిళనాడులోని గుమ్మడిపూండి ప్రాంతానికి చెందిన బీ.అర్జున్ అలియాస్ జబ్బరాజ్‌లుగా గుర్తించారు. వీరిద్దరితో పాటు తమిళనాడుకు చెందిన రమేష్ అనే వ్యక్తి ముగ్గురూ కలిసి కొత్త మోటార్ బైక్‌లను తమిళనాడు, నాయుడుపేట ప్రాంతాల్లో చోరీలు చేసేవారు. తమిళనాడు బైక్‌లు ఆంధ్రాలో, ఆంధ్రాలో దొంగలించిన వాటిని తమిళనాడు ప్రాంతాల్లో విక్రయించేవారు. ఈ క్రమంలో నిందితులు చోరీకి పాల్పడిన 9 మోటార్ బైక్‌లను విక్రయానికి సిద్ధం చేసి ఉండడాన్ని గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు. వీటి విలువ సుమారు రూ.20 లక్షల వరకు ఉంటుందన్నారు. ఇందులో నాలుగు బైక్‌లు నాయుడుపేట ప్రాంతంలో చోరీకి గురైనవని తెలిపారు. మిగిలిన ఐదు బైక్‌లు తమిళనాడు ప్రాంతానికి చెందినవిగా గుర్తించారు. పరారీలో ఉన్న తమిళనాడుకు చెందిన రమేష్‌ను పట్టుకునేందుకు నిఘా పెట్టినట్లు తెలిపారు. దొంగలను చాకచక్యంగా పట్టుకున్న సీఐతో పాటు ఐడీ పార్టీ పోలీసులను డీఎస్పీ చెంచుబాబు అభినందించారు. వాహనాదారులు ఇళ్ల వద్ద పార్కింగ్ చేసే సమయాల్లో జాగ్రత్తలు పాటించాలని సీఐ సూచించారు. ఎవరన్నా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తుంటే 94407 96357కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.



నిందితుల వద్ద నుంచి రికవరీ చేసిన మోటార్ బైక్‌ల వద్ద సీఐ బాబి, ఐడీ పార్టీ పోలీసులు

తప్పిన ప్రమాదం

- నీటికుంటలోకి దూసుకెళ్లిన బస్సు



పొలంలోకి దూసుకెళ్లిన బస్సు



బస్సులో నుంచి దిగుతున్న ప్రయాణికులు

శ్రీకాళహస్తి: బ్రేక్‌ఫెయిల్ కావడంతో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి నీటికుంటలోకి దూసుకెళ్లింది. ఈ ఘటన తొట్టంబేడు మండలం, బోనుపల్లి యానాది కాలనీ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. శ్రీకాళహస్తి పట్టణం నుంచి బోనుపల్లి గ్రామానికి పల్లెవెలుగు బస్సు సాయంత్రం 5.30 గంటలకు 30 మంది ప్రయాణికులతో బయల్దేరింది. మరో రెండు కిలోమీటర్లలో గమ్యస్థానానికి చేరుతుందనగా.. బోనుపల్లి యానాది కాలనీ వద్ద బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపు తప్పి బస్సు నీటికుంటలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో పెద్దశబ్దం వచ్చింది. అక్కడే క్రికెట్ ఆడుతున్న యువత అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

ఘనంగా శ్రీసిటీ ట్రిపుల్ ఐటీ స్నాతకోత్సవం



పట్టాలు ప్రదానం చేస్తున్న అతిథులు



స్నాతకోత్సవంలో అతిథులు, నిర్వాహకులు

- ముఖ్య అతిథిగా హాజరైన ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్
- 298 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం

శ్రీసిటీ (వరదయ్యపాళెం): శ్రీసిటీలోని ట్రిపుల్ ఐటీ కళాశాల 2024 స్నాతకోత్సవం శనివారం సందడి వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో 298 మంది విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ శ్రీసిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎంవీ కార్తికేయన్ పట్టాలను ప్రదానం చేశారు. ఐఐటీ చైర్‌పర్సన్ జోహో కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, సీఈఓ డాక్టర్ శ్రీధర్ వెంబూ వర్చువల్‌గా సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ముఖ్యఅతిథిగా ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, క్యాటర్‌పిల్లర్ టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ భువన్ ఆనందకృష్ణన్, ఏడబ్ల్యూఎస్ ఇండియా చీఫ్ టెక్నాలజిస్ట్ శాలినీ కపూర్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కార్తికేయన్ 2023-24 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను సమర్పించారు. విద్యా పరిశోధన, క్రీడా రంగాలను తమ సంస్థ సాధించిన విషయాలను వివరించారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంలో ప్రావీణ్యాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. మనిషి విజయం సాధించాలంటే ఆసక్తి, నిబద్ధత, ప్రావీణ్యం, సంకల్పం, ఏకాగ్రత, నేర్చుకునే సామర్థ్యం వంటి ఆరు ముఖ్య లక్షణాలు అవసరమని ఇస్రో చైర్మన్ వివరించారు. వినయం, నిజాయితీ, సమగ్రత, వృత్తిపరంగా వ్యక్తిగత జీవితంలో ఎంతో అవసరమని ఆయన గుర్తుచేశారు. ఈ స్నాతకోత్సవంలో ఐదుగురికి పీహెచ్‌డీ, ఇద్దరికి ఎంఎస్, మరో ఇద్దరికి ఎంటెక్, 298 మందికి బీటెక్ పట్టాలను ప్రదానం చేశారు.